


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 72 | 26-05-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## ఇప్పటికే 12 లక్షల మెట్రిక్

# టన్నుల ధాన్యం కొనుగోలు

2

- మిగతా ధాన్యం కూడా కొనడానికి ప్రభుత్వం సిద్ధం
- కేంద్రం తీరుతోనే ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు
- బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు.

## ధాన్యం సేకరణలో

# సహకరించని కేంద్రం

### ఈ యేడు మొక్కజొన్న అధికంగా దిగుబడి

### సిపిఐ బృందంతో సిఎం రేవంత్ వెల్లడి





హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

**కేందప్రభుత్వం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యింది.**

సీఎంని కలిసిన వారిలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ , ఈ.నరసింహ, చాడ వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. కార్మికులకు కనీస వేతనాల పెంపుపై ముఖ్యమంత్రికి సీపీఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎంతో సీపీఐ నేతలు చర్చించారు. ధాన్యం సేకరణ, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో సీఎం మాట్లాడారు. కేందప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లు చేయడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వానికి నష్టం వచ్చినా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.



## నీట్ ప్రవేశ పరీక్షా పత్రం లీక్ కేసు

గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టిఎ

సుప్రీం ధర్మాసనం అసహనం

2



## లారీల సమస్యతో ధాన్యం తరలింపులో ఆలస్యం

తడిసిన ధాన్యం సైతం ప్రభుత్వం కొంటుంది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడి

వార్త 2లో

## తాజ్‌మహల్ సందర్శించిన

# మార్కో రుబియో



కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు

తిప్పి కొట్టిన అభిజిత్ దీప్కే

వార్త 2లో



2

## కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

## దుర్భర పరిస్థితుల్లో

# తెలంగాణ రైతులు

### ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అబద్దాలు

### ఎన్సాన్‌పల్లి ఐకెపి సెంటర్ సందర్శించిన హరీష్ రావు





ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అరిగోస పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. యూరియా, సాగునీరు, కరెంట్ సరఫరా, పండిన పంట కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యిందన్నారు. రైతులు ఇంత బాధపడటం మొట్టమొదటి సారి చూస్తున్నామన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్లో వరి ధాన్యాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రభుత్వం ఉన్నా ఇట్లాంటి దుర్భర పరిస్థితులు ఎదురు కాలేదని చెప్పుకొచ్చారు. 'ఉత్తమ్ నీది నోరా మోరా.. మొన్న 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అని చెప్పి ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అనడం ఎంతవరకు సబబు' అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం కాదని.. కేంద్రం మెడలు వంచి ధాన్యం కొనాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.



2

## నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు

## పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

### లాభం కోసం ధరలు పెంచుతున్నారు

### కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జన ఖర్గే



న్యూఢిల్లీ,

రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరల పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు.



2

# బతికుంటే సహాయం సున్నా

చస్తే దక్కని కనీస మర్యాద

వ్యక్తి మృతదేహాన్ని మోసుకెళ్లిన ఘటన దారుణం

ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు

# ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### మిగతా ధాన్యం కూడా కొనడానికి ప్రభుత్వం సిద్ధం

### కేంద్రం తీరుతోనే ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు

### బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి

దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. అటు సాగర్ ఆయకట్టు.. ఇటు సీతారామ ఆయకట్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కృష్ణా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. సోమవారం యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి



గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ ఎ÷–లోరైడ్ పీడిత ప్రాంతానికి మాజీ సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు. గోదావరిపై ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరిపై 1998లో దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. ఆనాడు దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్ – ఇందిరా సాగర్ వరకు ప్రారంభించిన పంపులు మోటార్లకే పరిమితమయ్యాయని అన్నారు. దుమ్ముగూడెం శ్రీరామచంద్రుడు నడయాడిన ప్రాతంలో సీతారామ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. ఆ ప్రభుత్వంలో కేవలం పంప్‌హౌస్ నిర్మాణ పనులకే పరిమితమయ్యాయని అన్నారు. యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఈ టన్నెల్ పూర్తి చేయడానికి కూడా నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల అన్నారు. ఇది తన జీవిత ఆశయమని.. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పానని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి మొదటిసారి రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు. ఆరునెలల్లో రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాతాలకుంట టన్నెల్‌కు అనుమతి ఇచ్చారని వెల్లడించారు. 15 నెలల్లో రెండు కిలోమీటర్ల పొడవు టన్నెల్ నిర్మాణం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు చేపట్టిన ఏజెన్సీ, అధికారులను మంత్రి తుమ్మల అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని.. ఇది తన రాజ కీయ కోరిక అని వ్యాఖ్యానించారు. తనను ఆశీర్వదించిన రైతా ంగాన్ని ఆదుకోవాలన్నదే తన ఆశయమని ఉద్ఘాటించారు. ఆగష్టు 15వ తేదీలోగా లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. 35 సంవత్సరాల క్రితమే డొక్కా సీతమ్మ అక్విడెక్ట్ కట్టామని ప్రస్తావించారు. రైతుల త్యాగానికి ఫలితంగా నష్టపరి హారం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించానని తెలిపారు.

## నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

### గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టిఎ

### సుప్రీం ధర్మాసనం అసహనం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంకోర్టును చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. మరి వాటి అమలు కోసం ఎలాంటి చర్యలు చేపట్టారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఆ వివరాలకు సంబంధించి గురువారం లోగా అఫిడవిట్ దాఖలు చేయండని ధర్మాసనం ఎన్‌టీఏను ఆదేశించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

## లారీల సమస్యతో ధాన్యం తరలింపులో ఆలస్యం

### తడిసిన ధాన్యం సైతం ప్రభుత్వం కొంటుంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో పండిన ధాన్యమంతా ప్రభుత్వం తప్పక కొనుగోలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. లారీల కొరత వల్ల ధాన్యం తరలింపు ఆలస్యం అవుతోందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'లారీల కొరత సమస్యను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇసుక లారీలు, ట్రాక్టర్లను కూడా ధాన్యం తరలింపు కోసం వాడుతున్నాం. ఈలోపు వర్షం పడి ధాన్యం తడిసినా.. ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ధాన్యం తడిసి రంగు మారినా.. కొనుగోలు చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్, భాజపా నాటకాలు ఆడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల టన్నులనే కొనుగోలు చేస్తామని చెప్పింది. ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడే హక్కు భాజపా నేతలకు లేదు. రాష్ట్రంలో కోటి టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వచ్చింది. కేంద్రం మాత్రం 52 లక్షల టన్నులకు మాత్రమే మద్దతు ధర చెల్లిస్తామని చెప్పింది. రాష్ట్రంలో మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని భాజపా నేతలు కేంద్రానికి చెప్పాలి. కేంద్రం కొనకపోయినా.. మొత్తం ధాన్యాన్ని రాష్ట్రం కొనుగోలు చేస్తోంది. కేంద్రం మద్దతు ధర ఇవ్వకపోయినా మరో 70 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తోంది. రైతులను అడ్డం పెట్టుకొని భాజపా, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు చేస్తోంది' అని ఆది శ్రీనివాస్ విమర్శించారు.

## తాజ్‌మహల్ సందర్శించిన మార్కో రుబియో

### గంటన్నరపాటు అక్కడ గడిపిన రుబియో జంట



న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తాజ్‌మహల్ అందానికి ఫిదా అయ్యారు. భారత్ పర్యటనలో భాగంగా ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కొద్ది సేపటి క్రితం సందర్శించారు. ఆయనతో పాటు భార్య జెనెట్ రుబియో, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ కూడా తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఈ నేపథ్యంలో తాజ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు తాజ్ మహల్ వద్ద దాదాపు గంటన్నర పాటు గడిపిన రుబియో దంపతులు సందర్శకుల పుస్తకంలో ప్రత్యేక సందేశం రాశారు. 'ప్రపంచంలోనే గొప్ప సంపదను సందర్శించేందుకు మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు' అంటూ రుబియో దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. మార్కో రుబియో నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించేందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయన కోల్‌కతా, న్యూఢిల్లీ పర్యటనలు పూర్తి చేసి, ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కీలక చర్చలు జరిపారు . మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భారత పర్యటనను పూర్తి చేసుకుని అమెరికాకు పయనమవుతారు.



## కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు

### తిప్పి కొట్టిన అభిజిత్ దీప్కే

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్ నడుస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రారంభించిన ఐదు రోజుల్లోనే రెండు కోట్లకు పైగా ఫాలోవర్లు చేరారు. అయితే, సిజెపి ఫాలోవర్లను ఉద్దేశించి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిని పాకిస్తాన్, జార్జ్ సోరోస్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. దీనిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. సిజెపి ఫాలోవర్లను పాకిస్తాన్ వారిగా చెప్పడాన్ని అభిజీత్ తీవ్రంగా ఖండించారు. తన ఖాతా హ్యాక్ కావడానికి ముందు ఫాలోవర్ల భౌగోళిక వివరాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. అందుకు సంబంధించిన స్క్రీన్ రికార్డింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఆ వివరాల ప్రకారం, 94 శాతానికి పైగా ఫాలోవర్లు భారతదేశానికి చెందినవారేనని అభిజీత్ తెలిపారు. భారత యువతను పాకిస్తానీయులుగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎందుకు ముద్ర వేస్తున్నారని అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ కేంద్ర మంత్రి రిజిజు మరో పోస్టు చేశారు. 'పాకిస్తాన్, జార్జ్ సోరోస్ వర్గాల నుంచి సోషల్ మీడియాలో ఫాలోవర్లను సంపాదించుకోవాలనుకునే వారిపై నాకు జాలి వేస్తోంది. భారతదేశంలో తగినంత జనాభా, 'అత్యంత చురుకైన యువత ఉన్నారు. వారు నిజమైన, విలువైన అనుచరులుగా ఉండగలరు. గుర్తింపు కోసం దేశ వ్యతిరేక శక్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన అన్ని సోషల్ మీడియా ఖాతాలు నిలిపేశారు.

## బతికుంటే సహాయం సున్నా

### చస్తే దక్కని కనీస మర్యాద

### వ్యక్తి మృతదేహాన్ని మోసుకెళ్లిన ఘటన దారుణం

### ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో పరిస్థితి చాలా దారుణంగా దిగజారిపోయిందని ఆరోపించారు. ఒక మృతదేహాన్ని కుటుంబ సభ్యులే భుజాలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బతికి ఉన్నప్పుడు సహాయం లేకపోయినా, మరణానంతరం కనీస గౌరవం కూడా దక్కని పరిస్థితికి తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని ధ్వజమెత్తారు. ఈ మేరకు సామాజిక మాధ్యమ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఓ పోస్టు పెట్టారు. పేదల అంతిమయాత్ర కూడా గౌరవప్రదంగా సాగాలని కేసీఆర్ హయాంలో భావించి, మృతదేహాల తరలింపునకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశాయమని కేటీఆర్ గుర్తుచేశారు. అదే మానవత్వం, అదే ప్రజల గౌరవాన్ని కాపాడే పాలన అని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసోందని.. ప్రజలకు అవసరమైన కనీస వసతులను అందించడంలో ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పోస్టర్లు, సభలు, పర్యటనలు, హెలికాప్టర్ల కోసం ప్రజల డబ్బును ఖర్చు చేస్తున్నారని, కానీ పేదలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆగ్రహించారు. రాజకీయ కక్షసాధింపులు, విమర్శలు, ప్రచార హోరులోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిమగ్నమైందని విమర్శించారు. ప్రజల కష్టాలు, సమస్యలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో పాలన సాగిందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన మార్పు ఇదేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ గౌరవాన్ని వీధుల్లోకి లాగడానికే ప్రజలు ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారా..? అని నిలదీశారు. నాయకుల పాదయాత్రలకు విలాసవంతమైన బస్సులు, ప్రచారాలకు ప్రభుత్వ వనరులు ఉపయోగించే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, పేదల అంతిమయాత్రకు కనీస గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటన కేవలం ఒక కుటుంబం విషాదం మాత్రమే కాదని, తెలంగాణ సమాజాన్ని కుదిపేస్తున్న పరిస్థితికి నిదర్శనమని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఓ కుటుంబం తమ బంధువు మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కండె వెంకన్న (42) వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు వెంకన్న అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.

## దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు

### ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అబద్ధాలు

### ఎన్సాన్‌పల్లి ఐకెపి సెంటర్ సందర్శించిన హరీష్ రావు

సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అరిగోస పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. యూరియా, సాగునీరు, కరెంట్ సరఫరా, పండిన పంట కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యిందన్నారు. రైతులు ఇంత బాధపడటం మొట్టమొదటి సారి చూస్తున్నామన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్లో వరి ధాన్యాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రభుత్వం ఉన్నా ఇట్లాంటి దుర్భర పరిస్థితులు ఎదురు కాలేదని చెప్పుకొచ్చారు. 'ఉత్తమ్ నీది నోరా మోరా.. మొన్న 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అని చెప్పి ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అనడం ఎంతవరకు సబబు' అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం కాదని.. కేంద్రం మెడలు వంచి ధాన్యం కొనాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కోటి మెట్రిక్ టన్నుల ధాన్యంలో 70 లక్షలు కొంటే మిగతా ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలని మాజీ మంత్రి ప్రశ్నించారు. తాలు పెడితే తోలు తీస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. సిద్దిపేట నియోజకవర్గంలో క్వింటాల్‌కు 5 కిలోలు తరుగు తీస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని విమర్శించారు. రోహిణి కార్తె వచ్చినా కళ్లాల్లోనే ధాన్యం, రైతులు ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటిదాకా ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నదని తెలిపారు. రైతులు గుండెలు బాదుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కళ్లు కనబడటం లేదంటూ విమర్శలు గుప్పించారు. వరి కుప్పలపైనే రైతులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఒుాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు వదిలారని హరీశ్ రావు తెలిపారు. 'మిషన్ మోడ్‌లో వడ్లు కొనాలని రేవంత్ అంటున్నారు. నీది మిషన్ మోడ్ కాదు.. కమిషన్ మోడ్. నిన్న కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులకు ఆదేశాలు ఇస్తారని రైతులు ఆశించారు. రైతుల ఆశలు నిరాశ అయ్యాయి. 45 రోజుల్లో మొత్తం రైతుబంధు వేస్తానని చెప్పి 60 రోజులు గడిచినా వేయలేదు. రేవంత్ రెడ్డి కేవలం పేపర్ టైగర్ మాత్రమే... దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పిన రకం నువ్వు. ఢిల్లీ ట్రిప్పులు మాని.. లారీల ట్రిప్పులు పెంచు. ఒకటి, రెండు రోజుల్లో మార్పు రాకుండే స్వయంగా నేనే కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నా చేపడతా. వేలాది మంది రైతులతో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌లను దిగ్బంధిస్తాం. రాజకీయ విమర్శలు మాని పరిష్కార మార్గాలు చూడండి' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

### పెట్రోల్‌పై రూ. 2.61,

### డీజిల్‌పై రూ. 2.71 పెంపు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ. 2.61, డీజిల్‌పై రూ. 2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు రూ. 8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ. 102.12, డీజిల్ రూ. 95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ. 115.58, డీజిల్ రూ. 103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ. 117.19, డీజిల్ రూ. 104.88కు పెరిగింది. ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# కమిటీ సభ్యులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేత



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25:**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులను కమిటీ సభ్యులకు మొదటి విడతగా సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం జారీచేసే అక్రిడిటేషన్ కార్డులు వస్తాయని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నిజాయితీగల వార్త సేకరణ జర్నలిస్టు ప్రధాన కర్తవ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కబీర్ కోహినూర్ సమ్మాన్‌కు విద్యాసాగర్ జామి ప్రసాదరావు ఎంపిక

**మందమర్రి, మే 25 అక్షర కలం:**



పట్టణంలోని సింగరేణి పాఠశాలలో సీనియర్ హిందీ పండితులుగా విధులు నిర్వహిస్తున్న విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక కబీర్ కోహినూర్ సమ్మాన్ పురస్కారం లభించింది. రాజస్థాన్ కు చెందిన అఖిల్ భారతీయ కబీర్ మఠం సద్గురు కబీర్ ఆశ్రమ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 629వ కబీర్ జయంతి మహోత్సవంలో ఈ అవార్డును అందజేయనున్నారు. జూన్ 28, 29 తేదీలలో నిర్వహించనున్న మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా హిందీ సాహిత్య రంగానికి విశేష సేవలు అందించినందుకు గాను విద్యాసాగర్ జామి ప్రసాదరావును 5వ జాతీయ కబీర్ కోహినూర్ సమ్మాన్ కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా విద్యా, సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా ఆయన సంపాదకత్వంలో వెలువడిన పలు పుస్తకాలను మహోత్సవ వేదికపై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, సాహితీ ప్రముఖులు విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు అభినందనలు తెలియజేశారు.

# సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్ ప్రథమ వర్ధంతి



**మందమర్రి, మే 25 అక్షర కలం:**

కోల్ బెల్ట్ ప్రాంతంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పాత్రికేయ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన సీనియర్ జర్నలిస్టు ఎండి మునీర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని పలువురు పాత్రికేయులు, సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఆయనకు ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ, పాత్రికేయ వృత్తిని ప్రజా సేవగా భావించిన మునీర్ తన కలం ద్వారా సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, ధైర్యసాహసాలతో వార్తలను ప్రజలకు అందిస్తూ యువ పాత్రికేయులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పేద ప్రజల సమస్యలు, కార్మికుల ఇబ్బందులు, సామాజిక అన్యాయాలపై నిరంతరం స్పందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. పాత్రికేయ రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సమాజం పట్ల ఆయనకున్న అంకిత భావం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం ప్రతి పాత్రికేయుడి బాధ్యత అని, అదే మునీర్ చూపించిన మార్గమని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఎండి అబ్బాస్, పాత్రికేయులు బొడ్డు మల్లేష్, గాండ్ల సంజీవ్, గజ్జల రామచందర్, సకినాల శంకర్, ఉప్పులేటి నరేష్, శెట్టిపల్లి విజయ్, విత్తనాల శ్రీనివాస్, కదారి శ్రీధర్, బుర్ల రాజ్ కుమార్, మద్ది వేణుగోపాల్, తులసి వాసు, అనిల్ భగత్, సంతోష్, సారంగం లు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు ..... అడిషనల్ కలెక్టర్ సంగీత

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంగీత ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 102 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 44, సంగారెడ్డి డివిజన్‌కు 17, ఆందోల్ డివిజన్‌కు 07, నారాయణఖేడ్ డివిజన్‌కు 16, జహీరాబాద్ డివిజన్‌కు 18 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ -- మంత్రి దామోదర రాజనర్సింహ:

## ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత -- మంత్రి కొండా సురేఖ:

**హైదరాబాద్ : మే 25,( అక్షర కలం న్యూస్ ):**

అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ.1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర మంత్రులు శ్రీ దామోదర్ రాజనర్సింహ, శ్రీమతి కొండా





సురేఖ గార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో "అమృతవనం", "హరితవనం" పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా 'నైట్ స్టే' సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అడవుల సంరక్షణ కోసం అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ ...సూర్యాపేట జిల్లా బాస్..!!

## నిస్సహాయ స్థితిలో ఉన్న అన్నదాతలకు నేనున్నా అంటూ అభయ హస్తం అందిస్తున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్

## తేజస్ నందలాల్ పవార్

## అవినీతి.. అలసత్వం నియమం తప్పి నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై తప్పని వేటు

## నిరంతరం అప్రమత్తత నిత్యం పర్యవేక్షణ నిరాటంకంగా

## ధాన్యం కొనుగోళ్లు... నిరభ్యంతరంగా ఎగుమతులు... దిగుమతులు...!

## మండే ఎండలను సైతం లెక్కచేయక

## జిల్లా మొత్తం తాను తిరుగుతూ... అధికారులను తిప్పుతూ...!!!

## ధాన్యం సేకరణలో 97 శాతం పూర్తి అయిన సూర్యాపేట జిల్లా లక్ష్యం

ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవాలంటే అన్నదాతలు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. అయితే రైతులు వ్యాపారస్తుల, మధ్య దళారీల బారిన పడకుండా తమ ఉత్పత్తులను సరసమైన ధరలకు గిట్టుబాటు అయ్యే విధంగా అమ్ముకోవాలని ఉద్దేశంతో రైతులు ఎలాంటి కష్టాలు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి, మెప్మా, పిఏసిఎస్, ఎఫ్ పి ఓ సెంటర్ల ద్వారా కొనుగోలు ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఏర్పాటుచేసిన పలు రకాల సెంటర్ల ద్వారా ముమ్మరంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయి. ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయడం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం, అక్కడ దిగుమతి అయ్యేవిధంగా చూడడం, రైతులకు వెంటనే డబ్బులు తమ తమ ఖాతాల్లో పడేలాగా సత్వర చర్యలు తీసుకోవడం ఇలా అన్ని విషయాల్లోనూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు ముమ్మరంగా చర్యలు చేపట్టారు. ధాన్యం సేకరణలో సూర్యాపేట జిల్లా లక్ష్యానికి కూత వేటు దూరంలో ఉంది.

**ధాన్యం సేకరణలో ముందంజలో ఉన్న సూర్యాపేట జిల్లా**

ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో ధాన్యం సేకరణ ముమ్మరంగా కొనసాగుతూ మే 20 తేదీ నాటికి 97% లక్ష్యాన్ని పూర్తి చేసుకోవడం గమనించదగ్గ విషయం. కేవలం ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యం ఏ రోజుకు ఆ రోజు లారీలలో ఎక్కించడం, లారీలలోకి ఎక్కించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లులకు తరలించిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి అయ్యేలాగా చూడడం, రైతుల ఖాతాల్లో వెంటనే నగదు జమ కావడం ఇలాంటి పనులన్నీ సూర్యాపేట జిల్లాలో చకా చకా జరిగిపోతున్నాయి. మే 19వ తేదీ నాటికి మొత్తం 2,78,3 67.920 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగి రైతులకు 665. 02 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, మిల్లులకు 2,62,229.720 మెట్రిక్ టన్నుల దాన్యం తరలించడం జరిగింది. అంటే 94% పైగా లక్ష్యం మంగళవారం నాటికి పూర్తయింది. రైతుల ఖాతాల్లో 626.47 కోట్ల రూపాయలు జమ చేశారు. గురువారం నాటికి 98% లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు తీవ్రతరం చేశారు. మే 19 నాటికి 456.36 కోట్ల రూపాయల విలువైన మరో1,91, 026.160 మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసి 1,87,861.400 మెట్రిక్ టన్నులు (98 శాతం) మిల్లులకు తరలించడం, 448.80 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. అంతేకాకుండా 429.01 కోట్ల రూపాయలను కేటాయించి (100 శాతం) అంతే మొత్తంలో 100% నిధులు అంటే 429. 01 కోట్ల రూపాయలను విడుదల చేయడం కూడా చకా చకా జరిగిపోయాయి. ధాన్య సేకరించిన సంఘాలకు నిధులను పంపిణీ చేయడం, వారు కూడా రైతులకు 98 శాతం నిధులను అంటే 422.15 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించారు.

**రైతుల కళ్ళలో ఆనందం వెల్లి విరియయడమే కలెక్టర్ తేజస్ అభీష్టం**

రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా ధాన్యం సేకరణలో దూసుకుపోవడానికి కారణం ఒకే ఒక్కరు సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. ఒకే ఒక్కడుగా మండే ఎండలను సైతం లెక్కచేయకుండా జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నందుకు ఫలితం సంపూర్ణం కానుంది. ఒకే ఒక్కడుగా తెరమీద కనిపిస్తున్నప్పటికీ తెర వెనక తన యంత్రాంగాన్ని మొత్తం ముందుండి నడిపిస్తూ, తాను వారికి మార్గదర్శకంగా, ఆదర్శప్రాయంగా, స్ఫూర్తిని నింపుతూ, చైతన్య



**మహమ్మద్ గౌసుద్దీన్**
**సీనియర్ జర్నలిస్ట్**
**సెల్. 9848744881**

పరుస్తూ, అందరితో కలిసి నడుస్తూ లక్ష్యం సాధన దిశగా అన్ని శాఖల అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ఇందుకుగాను సూర్యాపేట జిల్లా పోలీస్ సహకారాన్ని కూడా తీసుకొని రెవెన్యూ అధికారులను, జిల్లా ఇతర శాఖల అధికారులను, సిబ్బందికి ఎప్పటికప్పుడు పనులు పురమాయిస్తూ, పర్యవేక్షిస్తూ, పరిశ్రమిస్తూ పరీక్షిస్తూ పరిభ్రమిస్తూ పటిష్ట పరుస్తూ

**సమీక్షిస్తూ సంఘటిత పరుస్తూ**

**సహకారాన్నిందిస్తూ సంకేతాలు ఇస్తూ**

సంయమనం పాటిస్తూ సందేశాలిస్తూ సంక్లిష్ట సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ అనుకున్న లక్ష్యానికి దాదాపుగా చేరుకొని కూతవేటి దూరంలో నిలుచున్నారు. ఈ వారంలో 100% లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లాను ధాన్యం సేకరణలో ప్రథమ స్థానంలో ఉంచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అనునిత్యం పకడ్బందీ చర్యలతో లక్ష్యసాధన వైపుగా దూసుకుపోతున్నారు. ఇందుకు గాను ధాన్యం రవాణాకు అవసరమయ్యే లారీల కోసం లారీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడటం, ధాన్యాన్ని లారీలకు ఎక్కించడానికి అవసరమయ్యే కార్మిక సంఘాల వారితో మాట్లాడి కార్మికులతో సంఘటితంగా ఎలాంటి పెండింగ్ లేకుండా ధాన్యం వెంటనే లారీలలోకి ఎక్కించడం, లారీల్లోకి ఎక్కించిన ధాన్యాన్ని ఆయా మిల్లుల వద్ద కార్మికుల చేత సకాలంలో దింపించడం, ఆయా మిల్లులో యజమానులతో మాట్లాడడం, ఇలా అన్ని రకాలుగా గ్రాస్ రూట్ లెవెల్ లో ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉన్నా కూడా వెంటనే సరి చేసుకోవడం, సవరించడం, ఎగుమతులు దిగుమతులకు ఆటంకాలు లేకుండా కొనసాగడానికి నిరంతరం పర్యవేక్షణ చేయడం అనునిత్యం కలెక్టర్ శ్రమించే తత్వంతో ముందుకు పోతున్నారు.

**అవినీతి, అలసత్వం నిర్లక్ష్యం కలెక్టర్ డిక్షనరీలో లేని పదాలు**

**క్రమశిక్షణ ఉల్లగించి నిబంధనలకు పాతరపెట్టి**

**గీత దాటితే వేటు తప్పదు**


ధాన్యం సేకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల లక్ష్యానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కూడా సూర్యాపేట జిల్లాలో ధాన్యం సేకరణలో ఎలాంటి అవినీతి, అలసత్వం నిర్లక్ష్యం ప్రదర్శించి గీత దాటితే వేటు వేస్తున్నారు. క్రమశిక్షణ ఉల్లంఘించి నిబంధనలకు పాతర బెట్టి ధాన్యం సేకరణ విషయంలో అలసత్వం ప్రదర్శించిన వారిపై ఇటీవల సస్పెన్షన్ వేటు వేయడమే కాకుండా మరికొందరిపై పోలీస్ కేసులు కూడా బుక్ చేయించడం గమనార్హం. ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఇబ్బందులు కలిగించే ఏ చిన్న విషయమైనా వదిలిపెట్టకుండా ఉద్యోగుల పట్ల కొరడా ఝులిపిస్తున్నారు. అదే రేంజ్ లో అలసత్వం ప్రదర్శించే మిల్లర్లపై కూడా చర్యలకు వెనుకాడడం లేదు. ఒకవైపు ఉద్యోగస్తులను, ఐకెపి సెంటర్ల వారిని, మిల్లర్లను ఇలా అందరితో సానుకూలంగా స్పందిస్తూ నే ధాన్యం సేకరణ విషయంలో పొరపాట్లు, తప్పులు జరిగితే మాత్రం ఉపేక్షించడం లేదు.

**రైతుల కష్టాలను అర్థం చేసుకునే కలెక్టర్ సార్ ఉండటం తమ అదృష్టం అంటున్న రైతులు**

ఎంతోమంది అధికారులు వస్తుంటారు, పోతుంటారు కానీ రైతుల కళ్ళలో ఆనందం విరజిమ్మడమే లక్ష్యంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శ్రమించడం అతిశయోక్తి కాబోదు. రైతన్నల కష్టాలను తొలగించాలనే ఉద్దేశంతో కాలికి బలపం కట్టుకొని జిల్లా మొత్తం సుడిగాలి పర్యటనలు చేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు పలు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ తీసుకుంటున్న చర్యల వలన ధాన్యం సేకరణ లక్ష్యం దాదాపు పూర్తి కావడం పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'శభాష్.. జిల్లా బాస్.. అంటూ జిల్లా కలెక్టర్ పై రైతులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'రైతన్నలు తమ పాలిట ఒక దైవంలా కలెక్టర్ ను భావిస్తూ ముక్కు సూటిగా వ్యవహరించే ఇలాంటి మంచి అధికారి ఉండడం వలననే సకాలంలో తమ ధాన్యాన్ని అమ్ముకొని వెంటనే డబ్బులు కూడా తీసుకోవడం జరుగుతుందని, తాము, తమ కుటుంబాలు సంతోషంగా ఉండడానికి జిల్లా కలెక్టర్ కారణమని రైతులు పేర్కొనడం గమనించదగ్గ విషయం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట







## చాహల్‌కు ఆర్జే మహవాష్ ఊరమాస్ వార్నింగ్!

సోషల్ మీడియాలో ఎప్పుడూ తనదైన శైలి ఫన్నీ కంటెంట్‌తో అలరించే ఆర్జే మహవాష్.. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్‌తో కలిసి చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ఆ వీడియోలో ఆర్జే మహవాష్ .. శిఖర్ ధావన్‌ను తన సొంత అన్నయ్యగా పరిచయం చేసింది. అయితే ఈ వీడియో బయటకు వచ్చిన క్షణం నుంచే నెటిజన్లు, క్రికెట్ ఫ్యాన్స్ అందరూ కలిపి స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఐపీఎల్ 2026 మ్యాచ్‌ల మధ్యలో యుజ్వేంద్ర చాహల్‌కు ఈ వీడియో ద్వారా కొత్త టెన్షన్ మొదలైందంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.ఆ వైరల్ వీడియో విషయానికి వస్తే .. "నాతో గొడవ పడితే చూడు.. ఇక్కడ మా అన్నయ్య ఉన్నాడు" అనే క్యాప్షన్‌తో ఆర్జే మహవాష్ ఈ రీల్‌ను పోస్ట్ చేసింది. ఆ వెంటనే బ్యాక్‌గ్రౌండ్‌లో ఓ పవర్‌ఫుల్ మ్యూజిక్‌తో శిఖర్ ధావన్ ఎంట్రీ ఇస్తాడు. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. "చాహల్ భయ్యా, జాగ్రత్త! గబ్బర్‌తో నీకు ఆర్జే మహవాష్ దమ్కీ ఇస్తోంది" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. నిజానికి యుజ్వేంద్ర చాహల్, శిఖర్ ధావన్ ఇద్దరూ చాలా మంచి ఫ్రెండ్స్. వీరిద్దరూ గతంలో కలిసి ఎన్నో ఫన్నీ రీల్స్ కూడా చేశారు.


## ఐపీఎల్ ఫైనల్‌కు పీసీబీ చీఫ్ నఖ్వీ..?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2026) ముగింపు దశకు చేరుకున్న వేళ క్రికెట్ ప్రపంచంలో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా మే 30, 31 తేదీల్లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక బోర్డు సమావేశాలు జరగనున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా తొలుత దోహాలో జరగాల్సిన ఈ సమావేశాలను ఐసీసీ అహ్మదాబాద్‌కు మార్చింది. ఐసీసీ నిబంధనల ప్రకారం సభ్య దేశాల ప్రతినిధులందరికీ ఆహ్వానాలు వెళ్లాయి. ఇందులో భాగంగానే పీసీబీ ఛైర్మన్, ప్రస్తుత పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీకి కూడా భారత్ రావాల్సిందిగా పిలుపు అందింది.ఐసీసీ సమావేశాలతో పాటు నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఐపీఎల్ 2026 మేగా ఫైనల్‌ను వీక్షించేందుకు కూడా నఖ్వీకి ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది బీసీసీఐ వ్యక్తిగతంగా పంపిన ఆహ్వానం కాకపోయినప్పటికీ, భారత్-పాక్ మధ్య ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రాక పెద్ద చర్చనీయాంశంగా మారింది. అయితే, ఆయన భారత్ పర్యటనకు వస్తారా లేదా అనేది పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉందని అక్కడి మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. మొహ్సిన్ నఖ్వీ భారత్ రాకపై వార్తలు రాగానే, గతేడాది జరిగిన ఆసియా కప్ వివాదాన్ని అభిమానులు మళ్లీ తెరపైకి తెచ్చారు. ఆసియా కప్ 2025 టోర్నీ సమయంలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కారణంగా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించారు. ఆ తర్వాత ఫైనల్ గెలిచిన భారత్ ప్రెజెంటేషన్ వేడుకల్లో పీసీబీ ఛైర్మన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి ఇష్టపడలేదని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.ఆ సమయంలో తీవ్ర అసంతృప్తికి లోనైన నఖ్వీ, ట్రోఫీని, మెడల్స్‌ను తీసుకుని మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆ ప్రతిష్టాత్మక ఆసియా కప్ ట్రోఫీ పీసీబీ ఆదేశాల మేరకు దుబాయ్‌లోని ఒక లాకర్‌లో బంధించి ఉంచినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై బీసీసీఐ ఐసీసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు.

## టీమిండియాలో భారీ మార్పులు..

2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఘన విజయం తర్వాత భారత వన్డే జట్టు ప్రదర్శన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో పరాజయం, ఆ తర్వాత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, సెలెక్టర్లు ఇప్పటి నుంచే జట్టును పునర్నిర్మించే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ గత కొంతకాలంగా సెలెక్టర్ల తలుపు తడుతూనే ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో అతడు సృష్టించిన పరుగుల సునామీ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోనే 90కి పైగా సగటుతో 725 పరుగులు సాధించి, టోర్నీలోనే రెండో అత్యధిక రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగు భారీ సెంచరీలు ఉండటం విశేషం. ప్రస్తుతం టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో, అఫ్గాన్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.భారత జట్టులోకి మరో వికెట్ కీపర్ బ్యాటర్‌ను తీసుకోవాలని యాజమాన్యం గట్టిగా భావిస్తోంది. ఈ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వేట సాగించిన కిషన్, 2026 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లపై విరుచుకుపడుతూ వేగంగా పరుగులు రాబట్టడంలో కిషన్ దిట్ట.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



## సూర్య కరుప్పు.. రికార్డు కలెక్షన్లు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.



## పెద్ది నుంచి హెల్లల్లల్లో..సాంగ్ ప్రోమో విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది.




## కంగనా మెడలో నల్లపూసల గొలుసు

### మరోమారు వార్తల్లో కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు ఇప్పుడు చర్చకు దారితీసింది. సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తేనే ప్రజలకు సులభం

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్
## రాష్ట్ర అవతరణ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని ఆదేశం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని



చెప్పారు. ప్రజావాణి సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో ఎప్పటిలాగే ఆయన సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. అలాగే డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తే ప్రజలకు సులభంగా ఉంటుంది, ప్రయాస తగ్గుతుందన్నారు ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, సీఎం కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు, ఇతర ఫిర్యాదులను ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అధికారులు పరిష్కారం చేయాలన్నారు. జూన్ 2న నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లపై సమీక్షిస్తూ జూన్ 2 కు అవసరమైన ఏర్పాట్లు ముందే సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్టేజ్, డయాస్ టెంట్, తాగునీరు, ఇతర అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నందున సాధ్యమైనంత త్వరగా కార్యక్రమాన్ని ముగించే ఏర్పాటు చేయాలని చెప్పారు. జూన్ 2 నాటి ముఖ్య అతిథి సందేశానికి అవసరమైన నివేదికలను ఆయా శాఖలు తక్షణమే సిపిఒకు సమర్పించాలని చెప్పారు. ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన సీటింగ్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల ద్వారా శకటాల ఏర్పాటు, స్టాల్సు నిర్వహణ చేపట్టాలన్నారు. అలాగే స్టాల్స్ లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని చెప్పారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం. నుండి నిర్వహించనున్న మహిళా శిశు సంక్షేమ వారోత్సవాలను విజవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని చెప్పారు. జూన్ 1న నిర్వహించే సామూహిక గృహప్రవేశాలకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అందరు జిల్లా అధికారులు వారి సిబ్బందితో సహా హాజరు కావాలన్నారు.ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 46 ఫిర్యాదులు, ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు, మొత్తం 103 దరఖాస్తులు ప్రజావాణిలో ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యూనిక్ డిజబిలిటీ ఐడి పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## నూతన కమ్యూనిటీ భవనాలు ప్రారంభం

**అక్షర కలం,(చౌటుప్పల్):**





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో 13 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనం,15 లక్షల వ్యయంతో నిర్మించిన రజక కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రానున్న కాలంలో మరింత అభివృద్ధి పనులను చేపడతానని నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,ముద్దంగుల నరసింహ,కోన్ రెడ్డి నరసింహ,వట్టి కోటి శేఖర్,జక్కలి ఐలయ్య యాదవ్,రాచకొండ రమేష్ బాబు,ఉప్పల కృష్ణ,ఉప్పల వెంకటేశం,సూరపల్లి వెంకటేశం,ఉప్పల నాగరాజు,కొండ నవీన్,కిషన్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి,కుక్కల నరసింహ,చిలక రాజు,శంకర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,గణం అంజయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,క పాల్గొన్నారు.

## మాదిగల్లో అక్షరాస్యత పెంచడమే 'గో టు విలేజ్' లక్ష్యం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గోవిందు నరేష్ మాదిగ






**అక్షరకలం నల్గొండ**


మాదిగ సామాజిక వర్గంలో విద్యావకాశాలను మెరుగుపరచడం, డ్రాప్ అవుట్స్‌ను తగ్గించి అక్షరాస్యతను పెంపొందించడం కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 40 రోజుల పాటు 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.గోవిందు నరేష్ మాదిగ ప్రకటించారు. నేటి నుంచి జూలై 5వ తేదీ వరకు ఈ ప్రోగ్రాం కొనసాగుతుందని ఆయన తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోఎస్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన జిల్లా, అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోవిందు నరేష్ మాదిగ మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన ఎస్ ఈఈఈపిసి సర్వే నివేదిక ప్రకారం మాదిగలు అక్షరాస్యతలో తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల వల్ల ఎవరూ చదువుకు దూరం కాకూడదని, పేదరికం నుంచి బయటపడటానికి చదువు ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి గ్రామంలో విద్యా ప్రాముఖ్యతపై చైతన్య సమావేశాలు నిర్వహిస్తామన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత లభించిన ఎస్సీ వర్గీకరణ ద్వారా దక్కిన 9 శాతం రిజర్వేషన్ సదుపాయాన్ని మాదిగలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, విద్యా, ఉద్యోగ రంగాల్లో ముందంజలో నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 32 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూలై 7న ప్రతి గ్రామంలో నూతన జెండా గద్దెలను నిర్మించి, ఆవిర్భావ దినోత్సవాన్ని మాదిగ జాతి పండుగ గా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎంఇఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండల మాదిగ, మహిళా నాయకురాలు కురుపాటి కమలమ్మ మాదిగతో పాటు ఆడెపు నాగార్జున, మడుపు శ్రీనివాస్, పోలేని యాదయ్య, సుదర్శన్, బొజ్జ చిన్న, రమేష్, వెంకటన్న, ప్రసాద్, సందల శాంబయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాకు 4.82 లక్షల ఉచిత పాఠ్యపుస్తకాలు

### తొలిరోజు ఆరు మండలాలకు సరఫరా
### జూన్ 5 లోగా పాఠశాలలకు పుస్తకాలు చేరాలి
### డీఈఓ భిక్షపతి ఆదేశాలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగం పుంజుకుంది. జిల్లాకు ఇప్పటివరకు మొత్తం 4,82,000 ఉచిత పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయని, సోమవారం నుండి వీటిని మండల కేంద్రాలకు సరఫరా చేయడం ప్రారంభించామని జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి తెలిపారు. తొలిరోజు విడతలో భాగంగా జిల్లాలోని ఆరు మండలాలకు గుండ్లపల్లి, చందంపేట, నిడమానూరు, అనుముల,



పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మొత్తం 58,097 పుస్తకాలను విజయవంతంగా సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రాలకు చేరుకున్న ఈ పాఠ్యపుస్తకాలను రాబోయే జూన్ 5 లోగా ఆయా మండలాల పరిధిలోని అన్ని పాఠశాలలకు చేరవేయాలని డీఈఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు ఉండేలా మండల విద్యాధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు.

## కేంద్ర ప్రభుత్వానిది వంచన

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి
### పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సిపిఎం మండిపాటు
### పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



మోడీ ప్రభుత్వం పది రోజుల్లో మూడవసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డివిరిచిందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పెట్రోల్‌పై లీటరుకు రూ. 2.61, డీజిల్‌పై రూ. 2.71 పెంచడంతో... గత పది రోజుల్లోనే లీటర్ పెట్రోల్ ధర రూ. 7.38, డీజిల్ ధర రూ. 7.49 పెరగడం దారుణమన్నారు. ఈరోజు ఉదయం తాను పెట్రోల్ పోసుకోవడానికి వెళ్తే బంకులో లీటరు ధర రూ. 117.19 అని చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఇకనుండి ప్రతిరోజు గతంలో మాదిరిగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే క్రమంలో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని విమర్శించారు. ఒకవైపు ప్రధానమంత్రి మోడీ ప్రజలను పొదుపు చేయాలని చెబుతూ, మరోవైపు ఇంధన ధరలను పెంచడం ఏంటని ప్రశ్నించారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోందన్నారు. చమురు సంస్థల ఒత్తిడితో పెట్రోల్, డీజిల్ ధరలను కనీసం లీటరుకు రూ. 15 వరకు పెంచడానికి కేంద్రం సిద్ధమైనట్లు వస్తున్న వార్తలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని చెప్పారు. దేశంలో చమురు కొరత లేదని, ధరలు పెరగవని ఎన్నికల ముందు చెప్పిన కేంద్ర ప్రభుత్వం నేడు వరుసగా ధరలు పెంచడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. ఒక్కసారిగా భారీగా పెంచితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే నెపంతో, ఇలా దశలవారీగా పెంచడం వంచించడమేనని పేర్కొన్నారు."ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు భారమై, నిత్యావసర వస్తువుల ధరలతో పాటు అన్ని రకాల సరుకుల ధరలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజిల్‌పై వేస్తున్న పన్నులను తక్షణమే తగ్గించాలని, ఆవిధంగా ధరలను స్థిరంగా ఉంచి సామాన్యుడిపై భారాన్ని దించాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి ---ఎస్ఎఫ్ఐ డిమాండ్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

తెలంగాణ రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారం పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు డొనేషన్లు, ఫీజుల పేరిట తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి, కార్పొరేట్ పాఠశాలలకు పుట్టగొడుగుల్లా అనుమతులు ఇస్తూ వాటికి ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ? బట్టీ చదువులు, ర్యాంకుల కోసం ఆరాటపడకుండా.. మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా, విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురాకపోతే, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని తాళ్ళ నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, ముస్కు రవీందర్, మారుపాక కిరణ్, సైఫ్, ఆదిల్ పాల్గొన్నారు.




## ప్రతి ఇల్లూ.. ఆరోగ్య నిలయం కావాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఘనంగా మహిళా వారోత్సవాలు
### కలెక్టరేట్‌లో పౌష్టికాహార స్టాల్స్ ప్రారంభం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం అర్హులైన ప్రతి మహిళకు, చిన్నారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాన్ని పురస్కరించుకొని



సోమవారం ఆయనకలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రారంభించారు. స్టాల్స్‌లో ప్రదర్శించిన అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పోషకాహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్‌కు వచ్చిన ఒక బాలింత మహిళకు కలెక్టర్ స్వయంగా రాగిజావ అందించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.మహిళా సంక్షేమం, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహిళా వారోత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ఎగ్జిబిషన్‌లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్స్ ఆధారిత ఆహార పదార్థాలు, పోషకాహార వంటకాలు ప్రదర్శించబడినవి. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో మండల స్థాయిలో తల్లులు, తండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు హెల్పర్లతో పౌష్టికాహార వంటకాల పోటీలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు అనీమియా పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ , సిపిడిఓలు లావణ్య, నిర్మల, మమత, శ్రీదేవి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**అక్షరకలం నల్గొండ**

వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2026 అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్లగొండ జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులు కేవలం వ్యక్తిగత విభాగంలో మాత్రమే అందించబడతాయని, 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలలు ఈ అవార్డుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె పేర్కొన్నారు.

**అవార్డులు అందించే రంగాలు..**

ధైర్యసాహసం, సామాజిక సేవ,పర్యావరణం, క్రీడలు,కళలు అండ్ సంస్కృతి, విజ్ఞాన శాస్త్రం అండ్ సాంకేతికత, అర్హత, ఆసక్తి గల బాలలు ఖఖతీసం.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో జూలై 31వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండలో కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**అక్షరకలం దేవరకొండ**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో 136 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 200 మందికి రూ. 80.48 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ కింద రూ. 17 కోట్లు, ఎల్ఓసీ కింద రూ. 9 కోట్లు మంజూరు చేశామన్నారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు భారం తగ్గించడమే కళ్యాణలక్ష్మి పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల భీమా కల్పించే చారిత్రాత్మక 'ఇందిరమ్మ జీవిత భీమా' పథకాన్ని ప్రారంభించబోతున్నామని ఆయన వెల్లడించారు. మహిళా సంఘాల వడ్డీ లేని రుణాలను రూ. లక్ష కోట్లకు పెంచుతామని, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆహార గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే బాలు నాయక్ శంకుస్థాపన



**అక్షరకలం దేవరకొండ**

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పూర్తి రైతు పక్షపాతి అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో ఆహార ధాన్యాల నిల్వ గోదాం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 'వరి వేస్తే ఉరి' అన్న పాలకులకు భిన్నంగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని, ధాన్యం విక్రయించిన వెంటనే నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వెల్లడించారు. ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ శ్రీను, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనానికి ఎమ్మెల్యే బాలు నాయక్ శంకుస్థాపన

**అక్షరకలం దేవరకొండ**

సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా రాష్ట్రంలో ప్రజా పాలన ప్రస్థానం సాగుతోందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలంలోని వైదోనివంపు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు ఒకేచోట,



వేగంగా మరియు పారదర్శకంగా అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రగతి ఫలాలను ప్రతి గడపకు చేర్చేవరకు తమ ప్రయాణం ఆగదని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో నల్లగాసు సరిత ఎల్లయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ యువకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా భూముల మార్కెట్ విలువల నవీకరణ పూర్తి చేయాలి.. కలెక్టర్ చంద్రశేఖర్

## జీవో నెం.41 ప్రకారం అర్బన్, రూరల్ కేటగిరీలుగా మార్కెట్ వాల్యూ సవరణ

## అధికారులతో కలెక్టర్ సమీక్ష

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం భూముల మార్కెట్ విలువల నవీకరణను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని చెప్పారు.

సోమవారం ఉదయాదిత్య భవనంలో సబ్ రిస్ట్రార్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవో లతో భూముల మార్కెట్ విలువల పై సమీక్ష నిర్వహించారు. జీవో నెం.41 ప్రకారం భూముల మార్కెట్ విలువల (మార్కెట్ వాల్యూ) నవీకరణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అర్బన్, రూరల్ కేటగిరీలుగా విభజించి ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి 1, 2, 3, 4 ఫారమ్‌ల ఆధారంగా ప్రాంతాల వారీగా రహదారులు, మండల కేంద్రాలు, నియోజకవర్గ పరిధులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని భూముల విలువలను అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ల్యాండ్ విలువలను పరిశీలించి ఆర్డీవో స్థాయిలో అప్లోడ్ చేస్తున్నామని, అనంతరం మార్కెట్ విలువలను ఫైనల్ చేసి కమిటీ ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. అర్బన్ కమిటీలో అదనపు కలెక్టర్ చైర్మన్‌గా ఉండగా, మున్సిపల్ కమిషనర్, జెడ్పీసీఈఓ, సబ్-రిజిస్ట్రార్ సభ్యులుగా ఉంటారని చెప్పారు. రూరల్ కమిటీలో ఆర్డీవో చైర్మన్‌గా, సబ్-రిజిస్ట్రార్, తహసీల్దార్, ఎంపీడీవో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు. నాన్-అగ్రికల్చర్ ఫిజికల్ కమిటీలలో ఫారమ్-1, 2లను, అగ్రికల్చర్ కమిటీలలో ఫారమ్-3, 4లను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల చట్టం ప్రకారం అన్ని వివరాలను సరిచూసుకుని నమోదు చేయాలని సూచించారు. అగ్రికల్చర్ భూములకు కనీస మార్కెట్ విలువ రూ.2.75 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.5 లక్షలు, హెచ్ఎండీఏ పరిధిలో రూ.10 లక్షలు ఉండాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి, దేవరకొండ ఆర్డిఓ ప్రియదర్శిని, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గోనబోయినపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి --- ఆర్టీసీ డీఎంకు వినతి

**అక్షరకలం దేవరకొండ**



గుండ్లపల్లి మండలం గోనబోయినపల్లి గ్రామానికి దేవరకొండ నుండి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ నాయకులు, ప్రజలు సోమవారం దేవరకొండ డిపో మేనేజర్ విజయ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. గతంలో గోనబోయినపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని, కానీ కొన్ని కారణాల వల్ల అది నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం గ్రామం నుండి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ప్రజలు వివిధ పనుల నిమిత్తం, చదువుల కోసం దేవరకొండకు ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించడం సామాన్యులకు భారంగా మారిందని పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి, నిలిచిపోయిన బస్సు సర్వీసును పునరుద్ధరించి గ్రామీణ ప్రజలకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ.

**అక్షర కలం / భద్రాచలం**



భద్రాచలం,మే ఇరవై ఐదో తేదీన హైదరాబాద్‌లో న్యాయవాది ఖాజా మోయిన్ఉద్దీన్ పై జరిగిన దారుణ అమానుషహత్యనుఖండిస్తూభద్రాచలం బార్ అసోసియేషన్ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్. పిలుపుమేరకుభద్రాచలం కోర్టు పరిధిలోని సీనియర్, జూనియర్ న్యాయవాదులందరూ ఉదయం నుంచే స్వచ్ఛందంగా విధులకు దూరంగా ఉండి, ఈ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులంతా కోర్టు ప్రాంగణంలో సమావేశమై, అమరజీవి ఖాజా మోయిన్ఉద్దీన్, కి గీతాంజలి ఘటించారు. ఈసందర్భంగాభద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల. శ్రీనివాసాచారి, మాట్లాడుతూ. ఖాజా మోయిన్ఉద్దీన్ పై జరిగిన దారుణ హత్య యావత్ న్యాయవ్యవస్థకే తీరని లోటని, ఈ అమానుషఘటననుబార్అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలోశాంతిభద్రతలను కాపాడేందుకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు నిరంతరం శ్రమించే న్యాయవాదులపై ఇలాంటి పగటిపూటదాడులుజరగడంఅత్యంత విచారకరమని, ఇది యావత్ సమాజ రక్షణకే ఒక పెద్ద సవాల్ అని ఆందోళన వ్యక్తం చేశారు. సభలో వ్యక్తమైన తీవ్ర ఆందోళన ప్రకారం. దేశంలోమరియురాష్ట్రంలోరోజురోజుకూ న్యాయవాదులపై దాడులు, బెదిరింపులుహద్దుమీరిపోతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయకపోతే న్యాయాన్నిరక్షించేవారేకరువవుతారని న్యాయవాదలోకం హెచ్చరించింది. న్యాయవాదులకు వృత్తిగత రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే అసెంబ్లీలో కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్నిప్రవేశపెట్టిచట్టరూపంతీసుకురావాలని బార్ అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. లేనిపక్షంలో యావత్ రాష్ట్ర రాష్ట్ర న్యాయవాద లోకంఏకమైవిస్తృతస్థాయిపోరాటానికి వెనకాడబోమని స్పష్టీకరించింది . అదేవిధంగాఈహత్య కికారకులైనటువంటి నేరస్తులను పరిక్యగతిన పట్టుకొని ఫాస్ట్ ట్రాక్కోడ్ ద్వారా విచారణ జరిపించి నేరస్తులకు ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది . ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తాతా లలిత, సీనియర్ న్యాయవాదులు పేరాల. వెంకటేశ్వర్లు, బండారు. అరుణ్ చంద్, అవులూరి. సత్యనారాయణ, భజన. సతీష్, ఎంవి. రమ, సాధనపల్లి. సతీష్, పాయం. రవివర్మ, ఎస్. మల్లేష్, ట్ల. సంధ్య, బి. రామకృష్ణ, వి. రవితేజ, సౌజన్య, చందన, కొత్తపల్లి. రాంబాబు, ఎం. శ్రీనివాస్, అరవింద్, తదితరన్యాయవాదులుపాల్గొన్నారు

# తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య

**అక్షర కలం : చిట్యాల**




తండ్రి మందలించాడనే మనస్తాపంతో ఓ యువకుడు గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిట్యాల మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గాజుల రవితేజ (20) అనే యువకుడు బి.టెక్ మధ్యలోనే ఆపేసి, ఎలాంటి పని చేయకుండా తిరుగుతుండటంతో తండ్రి వెంకటేశం అతడిని మందలించాడు. ?దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రవితేజ, ఈ నెల 24న ఆదివారం ఉదయం తమ వ్యవసాయ పొలం వద్ద గడ్డి మందు తాగాడని , . గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం రవితేజ మృతి చెందాడని తెలిపారు. మృతుడి పెద్దనాన్న గాజుల నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు..

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

**అక్షరకలం కోదాడ**

కబ్జాకు గురవుతున్న వక్ఫ్ బోర్డు భూముల రక్షణ కోసం నిరంతరం పోరాడిన ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి నిరసనగా సోమవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కోసం మొయినుద్దీన్ చేసిన పోరాటాలు, న్యాయపరమైన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం న్యాయవాద రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. భూకబ్జాలకు వ్యతిరేకంగా నిలబడిన ఒక నిబద్ధత గల వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కోర్టు ప్రాంగణంలో మౌనం పాటించారు. మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాదులు వై సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, కమిటీ సభ్యులు జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కెవి రావు, పెద్దబ్బాయి, ఉయ్యాల నరసయ్య, దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, తాటి మురళి, రియాజ్, దావీదు, కోదండపాణి, నాగుల్ మీర, గోవర్ధన్, రవీందర్, శ్రవణ్ కుమార్, రేణు, చక్రం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## నల్గొండ మహిళా సమాఖ్యపై సీఎం రేవంత్ ప్రశంసల జల్లు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లాలో అత్యధికంగా 937 గ్రామ సమాఖ్య భవనాలకు స్థలాలను సేకరించి 48 భవనాల నిర్మాణం పూర్తి చేసినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా స్వయం సహాయక మహిళా సంఘాన్ని అభినందించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99




రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళ వారోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా 8 వేల మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అంతేకాక మహిళలకు పంపిణీ చేసే ఇందిరమ్మ చీరల నూతన డిజైన్ (చిలకపచ్చ డిజైన్) ను వర్చువల్ గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా 937 గ్రామ సమాఖ్య భవనాలకు స్థలాలను సేకరించడమే కాకుండా 48 భవనాల నిర్మాణాలు కూడా పూర్తి చేయడం పట్ల ఆయన జిల్లా మహిళా సమాఖ్య ను అభినందిస్తూ అధ్యక్షురాలు మాధవితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడారు. 937 గ్రామ సమాఖ్య భవనాల స్థల సేకరణ ఎలా చేశారో వివరాలు తెలియజేస్తే ఇతర జిల్లాలలో కూడా అదేవిధంగా స్థల సేకరణ చేస్తారని కోరగా, ఇందుకు నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి స్పందిస్తూ జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య కింద 38 మండల సమాఖ్యలు ఉన్నాయని, 1144 గ్రామ సమాఖ్యలు ఉండగా, మూడు లక్షల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణానికి ఆదేశం ఇవ్వగా, నెల రోజుల్లో 937 గ్రామ సమాఖ్య భవనాలకు స్థల సేకరణ చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాధవి తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం పై అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరారు. తగ్గిపోయిందని, అలాగే తల్లితండ్రులకు ప్రయాణ భారం తగ్గిందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధి కోసం వెళ్లే మహిళకు ఒక్కొక్కరికి ప్రతి నెల 8 నుండి పదివేల వరకు మిగులుతున్నదని, అందువల్ల ఈ అంశంపై గ్రామ సమాఖ్య సమావేశాలలో చర్చించాలని చెప్పారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత -- మంత్రి కొండా సురేఖ

### పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్ -- మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ. 1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టి జి ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో "అమృతవనం", "హరితవనం" పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా 'నైట్ స్టే' సౌకర్యాలను కూడా ఏర్పాటు వెల్లడించారు. అడవుల సంరక్షణ కోసం అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి....

## - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.....



**మెదక్/ కొల్చారం మే 25( అక్షర కలం):-**

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా 120 పిర్యాదులు స్వీకరించారు. అందులో భూ భారతి 38, పెన్షన్ 19, ఇందిరమ్మ ఇండ్లు కోసం 17, ఇతర 46 మొత్తం 120 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రజావాణి శాశ్వతంగా దరఖాస్తులను పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదు దారులకు 13 కౌంటర్లు ఏర్పాటు చేసి శాఖల వారిగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,డిఆర్డిఓ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధన్వాడ మండల కేంద్రములో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,25)**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రములో గల రహదారిపై వాహనాలు అతి వేగంగా వస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారని వివరించి. స్థానిక మందిరం నుండి బీసీ కాలనీ వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మరికిల్ సి ఐ వినతిపత్రం అందజేశారు.. ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గున్ముకుల మాజీ ఎంపిటీసీ డీ.సుధీర్ కుమార్ రావు,మాజీ పట్టణ అధ్యక్షులు డీ.మల్లేష్ గౌడ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ శివారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు టి.శ్రీనివాస్ గౌడ్, జె..సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...




# రెండు రోజుల్లో వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే.. నేనే స్వయంగా వేలాది మంది రైతులతో కలెక్టరేట్‌ను ముట్టడిస్తా:

## ప్రభుత్వానికి హరీశ్ రావు డెడ్ లైన్.

**అక్షర కలం సిద్దిపేట మే 25:**



సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. కల్లాల్లో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వడ్ల కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావురాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది రైతులు ఇవాళ హరిగోస పడుతున్నారు. ఈ ప్రభుత్వానికి రైతులంటే పట్టింపు లేదు, లెక్కలేదు. యూరియా సరఫరా, కరెంటు, రైతుబంధు ఇవ్వడంలో ఫెయిల్ అయిన ప్రభుత్వం.. ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనడంలో కూడా పూర్తిగా విఫలమైంది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కాదు, ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి.. ఇలా ఏ ముఖ్యమంత్రి ఉన్నా కూడా రైతులకు ఇంత బాధ, కష్టం ఎన్నడూ రాలేదు. రాష్ట్రంలో కోటి 40 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే.. నిన్నటి దాకా 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇవాళ 70 లక్షల టన్నులే కొంటామంటున్నారు. అంటే మిగతా 70 లక్షల టన్నులు రైతులు దళారులకు అమ్ముకుని నష్టపోవాలా వడ్లు కొనడం చేతగాక కేంద్రం మీద నెపం నెడుతున్నారు. కేంద్రం కొనకపోతే ఆనాడు కేసీఆర్ గారు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రం మెడలు వంచారు. కేంద్రం కొనకున్నా, రైతులకు నష్టం కలగకుండా కేసీఆర్ గారే కొనుగోలు చేశారు. మీకు చేతనైతే ఢిల్లీ పోయి కొట్లాడండి కానీ రైతులను నట్టేట ముంచకండి. కొనుగోలు కేంద్రాల్లో తరుగు తీస్తే తోలు తీస్తానని సీఎం రేవంత్ రెడ్డి, కఠిన చర్యలు తీసుకుంటానని మంత్రి ఉత్తమ్ ఏసీ రూముల్లో కూర్చుని డైలాగులు కొడుతున్నారు. నానియోజకవర్గంలోని నంగనూరు, ఖానాపూర్, ఖాతా, వెంకటాపూర్,నర్మెట, పాలమాకుల, సిద్దిపేట అర్బన్, ఎన్సాన్ పల్లి, మిట్టపల్లి, రావురూక్ల, రాఘవాపూర్, మల్లారం, సికిందలాపూర్ తదితర గ్రామాల నుంచి రైతులు నాకు ఉదయం నుంచి ఫోన్లు చేస్తున్నారు. మిల్లుల్లో బస్తాకు 43 కిలోలు పెడితేనే దించుకుంటామని మిల్లర్లు రైతులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. దీనివల్ల ఎకరాకు 150 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు. ఈ విషయాన్ని డీఎస్ఓ దృష్టికి తీసుకెళ్తే మీరు మిల్లర్లతోనే మాట్లాడుకోండి అని బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నారు. ఏ ఒక్క మంత్రి కొనుగోలు కేంద్రాలకు రావడం లేదు. రైతులు మిట్టపల్లి, నంగనూరు, చిన్నకోడూరులో రాస్తారోకోలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనికరం లేదు. రోహిణీ కార్తె వచ్చినా కొనుగోళ్లు కాక వడ్లు కల్లాల్లోనే ముగ్గుతున్నాయి. మూడో వంతు మాత్రమే కొన్నారు, ఇంకా రెండు వంతుల వడ్లు ఆరుబయటే ఉన్నాయి. వర్షాలకు ముసురుస్తూ వడ్ల కుప్పల మీదనే మెదక్ జిల్లా కొల్చారంలో ఒక రైతు చనిపోయాడు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 10-12 మంది రైతులు కల్లాల్లో ప్రాణాలు విడిచారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో కూర్చుని మిషన్ మోడ్ అని పేపర్ టైగర్ లా డైలాగులు కొడుతున్నాడు. మీ వడ్లు కొనే పద్ధతి చూస్తే నత్తలు కూడా సిగ్గుపడతాయి. ముఖ్యమంత్రిది మిషన్ మోడ్ కాదు.. కమిషన్ మోడ్. నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో రైతుల కష్టాల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరం. మార్చి 22న సిద్దిపేట గడ్డ మీద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వచ్చి 45 రోజుల్లో 9 వేల కోట్లు రైతుబంధు వేస్తా అని సీఎం చెప్పాడు. ఇవాళ్టికి 63 రోజులైంది. ఇంతవరకు రెండు ఎకరాల వారికి తప్ప మిగతా రైతులకు పూర్తి స్థాయిలో రైతుబంధు రాలేదు.

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి..

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు


### వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి

### డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి

### యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని పేర్కొన్నారు. 1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. 2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు. గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు. ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు. మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు. యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు. గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి , ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955